**BLUE PRINT** - TELUGU TELANGANA (189)

TERM – 2 OF_CLASS - XII FOR THE ACADEMIC YEAR 2021 -22

**MAX MARKS - 40** **TIME: 120 Min.**

సూచనలు :-

1) మొత్తంఎనిమిది అంశాలు 4 భాగాలుగా ఉంటాయి . మొత్తం 40 మార్కులు

2)ఒకటవ భాగంలోని అపరిచిత గద్యంలో అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయాలి

3) రెండవ భాగంలో గద్య , పద్య అంశములకు ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయాలి .

4) మూడు నాలుగు భాగాల ప్రశ్నలు వ్యాసరూపమైనవి.

| క్రమ సంఖ్య | పాఠ్యాంశములు / బోధనాంశములు | ప్రశ్నల రకం | ప్రశ్నల సంఖ్య | మార్కులు |
|---|---|---|---|---|
| 01 | అపరిచిత గద్యాంశం – అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి | రెండు నుండి మూడువాక్యాలలో సమాధానాలు రాయాలి | 4<br>4X2=8 | 8మా |
| 02 | వ్యాకరణం<br>అ ) ఛందస్సు<br>ఆ) అలంకారం | లఘు వ్యాస సమాధానాలు | 1 X3=3<br>1 X3=3 | 6 మా |
| 03 | గద్య భాగం నుండి ఇవ్వబడిన రెండు ప్రశ్నలలో ఒక దానికి సమాధానము రాయాలి | ప్రశ్నకు 80 పదాలలో సమాధానం రాయాలి | 1<br>1X 4=4 | 4మా |
| 04 | పద్య భాగం నుండి ఇవ్వబడిన ఒక పద్యమునకు ప్రతి పదార్థం రాయాలి<br>(లేదా)<br>పద్య భాగం నుండి ఒక ప్రశ్నకు సమాధానము రాయాలి. | పద్యంలో ఉన్న పదాలకు అన్వయ పూర్వకంగా అర్థాలు రాయాలి.<br>(లేదా)<br>ప్రశ్నకు 80 పదాలలో సమాధానం రాయాలి. | 1<br>1X 4=4 | 4మా |

| | | | | |
|---|---|---|---|---|
| 05 | ఉపవాచకం- నాటక స్రవంతి నుండి రెండు ప్రశ్నలు – ఒకటి రాయాలి | 80 పదాలలో సమాధానం రాయాలి. | 1 1X4=4 | 4మా |
| 06 | సాహిత్య చరిత్ర – రెండు ప్రశ్నలు – ఒకటి రాయాలి | 100పదాలలో సమాధానం రాయాలి. | 1 1X5=5 | 5మా |
| 07 | వ్యాసరచన - మూడు అంశాలు – ఒకటి రాయాలి | 100 పదాలలో సమాధానం రాయాలి. | 1 1X5=5 | 5మా |
| 08 | అనువాదం | | 1 1X4=4 | 4 మా |

TEXT BOOK: SHOBHODAYAM AND SAHITHYA CHARITRA

SAMPLE QUESTION PAPER - TERM – 2

TELUGU TELANGANA (189)

**TERM –II**

**మాదిరి ప్రశ్నపత్రము (SQP)**

**MAX MARKS - 40** **TIME:120 minutes**

**సూచనలు :-**

**1) మొత్తం 4 భాగాలు ఉంటాయి . మొత్తం 40 మార్కులు**

**2) ఒకటవ భాగంలో అపరిచిత గద్య ప్రశ్నల కు అన్నిటికీ సమాధానములు రాయాలి.**

**3) వ్యాకరణ విభాగం లో ఛందస్సు నుండి ఒకటి , అలంకారం నుండి ఒకటి కి సమాధానము రాయాలి.**

**4) భాగం –రెండు నుండి పద్యము నుండి ఒకప్రశ్నకు గద్యం నుండి ఒక ప్రశ్నకు సమాధానము రాయాలి.**

**5) భాగం మూడు లో నాటక స్రవంతి నుండి ఒక ప్రశ్నకు, సాహిత్య చరిత్ర నుండి ఒక ప్రశ్నకు సమాధానము రాయాలి.**

**6) భాగం నాలుగులో ఒక సాధారణ వ్యాసం, మరియు అనువాదం రాయాలి. వ్యాసం చక్కని విషయవివరణతో, సరళమైన భాషలో, మంచి వాక్య నిర్మాణాలతో ఉండాలి.**

**అనువాదం –మక్కీకి మక్కీగా కాకుండా, భావం చెడకుండా , ఇవ్వబడిన గద్యంలో ఉన్న అన్ని అంశాలు వచ్చే టట్లుగా సరళంగా , సమగ్రంగా అనువాదం చేయాలి.**

**<u>భాగం -1</u>**

**1. <u>కింద ఇవ్వబడిన అపరిచిత గద్యము చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానమును రాయండి</u>.** **4X2= 8మా**

**తెలుగు పంచకావ్యాలలో ఆముక్త మాల్యద ఒకటి. దీనికి విష్ణు చిత్తీయము అనిపేరు. ఈ కావ్యాన్ని రాయలు రచించలేదని పెద్దన గారు రచించారని వాదోపవాదాలు కలవు. విమర్శకులు రాయలే రచించారని నిర్ణయించారు. ఇది ఏడుఆశ్వాసాల ప్రబంధము. వైష్ణవ మత ప్రచారకులైన పన్నిద్దరాళ్వారులలో విష్ణు చిత్తుడు ఒకడు. విష్ణు భక్తిని ప్రబోధించే ఈ గ్రంథాన్నిశ్రీ వేంకటేశ్వర స్వామికి అంకితము ఇచ్చాడు. ఈ ప్రబంధములో గోదా రంగనాథ కల్యాణము, ఖాండిక్యకేశిధ్వజోపాఖ్యానము, యామునాచార్య చరిత్ర, మాలదాసరి కథ అనే ఉపాఖ్యానాలు ఉన్నాయి. ఆముక్త అనగా ధరించి విడిచిన, మాల్య=పూలదండను, ద=ఇచ్చునది. గోదాదేవి తన తండ్రి కట్టిన పూలమాలను తాను ధరించి తరువాత దేవునికి సమర్పించేది. కాబట్టి దీనికి ఆముక్తమాల్యద అని పేరు వచ్చినది.**

ప్రశ్నలు

1. ఆముక్త మాల్యదకు మరొక పేరు యేమిటి? దీని పై గల వాదోప వాదము యేమిటి?

2. 'ద" అను శబ్దము పై గద్యాంశములో యే అర్ధముతో నున్నది? వైష్ణవ మాట ప్రచారకులు ఎంద రు?

3. ఆముక్త మాల్యద ఎవరు రచించారు? దీనిలో ఎన్ని ఆశ్వాసాలు ఉన్నాయి?

4. ఆముక్త మాల్యద యే సాహిత్య ప్రక్రియ? ఇందులో గల ఉపాఖ్యానాలు ఏవీ?

వ్యాకరణవిభాగం

2) అ . ఛందస్సు –కింది వానిలో ఒక పద్యపాదా నికి గణ విభజన చేసి , గణములను గుర్తించి లక్షణములు రాయండి. 1 X3=3

1) తనువున విరిగిన యలుగుల
నునుపున బుచ్చం గ వచ్చు : నతి నిష్ఠు రతన్

2) మాలకరి పుష్పములుగోయు మాడ్కి ,దేటి

ఆ. అలంకారం- కింది వానిలో ఒకదానికి అలంకారం గుర్తించి , సూత్రం రాయండి. 1 X3=3

1) మా బావిలోకి దిగినట్లయితే పాతాళవాసుల సంభాషణలు వినవచ్చు

2) రాజు కువలయానందకరుడు.

భాగం-2

3.కింద ఇవ్వబడిన గద్యమునకు సంబంధించిన రెండు ప్రశ్నల నుండి ఒక ప్రశ్నకు 80 పదాలలో సమాధానము ను రాయండి. 4మా

అ) విప్లవ పంథాలో నడిచిన శాంతి ఘోష్ ,సునీతా చౌదరీలను గురించి తెలుపండి.

లేదా

ఆ) హైదరాబాద్ స్టేట్ లో స్వాతంత్ర్యపోరాటంలో స్త్రీల పాత్రను తెలుపండి

4. కింద ఇవ్వబడిన పద్యము యొక్క ప్రతి పదార్థం రాయండి. (లేదా)
ఇవ్వబడిన ప్రశ్నకు 80 పదాలలో సమాధానము రాయండి. 4మా

అ) తల్లిగల్గిన నేల తపసిగానిచ్చు
దల్లి గల్గిన నేల తల జడల్గట్టు
దల్లి యున్న విషంబు ద్రావనేలిచ్చు
దల్లియుండిన దోళ్ళు దాల్ప నేలిచ్చు
తల్లి పాముల నేల ధరియింప నిచ్చు

దయలలి బూడిద యేల తా బూయ నిచ్చు
దల్లి బుచ్చునె భువి దనయుని దిరియ
దల్లి పుచ్చునె సుతు వల్లకాటికిని

లేదా

ఆ. రవ్వల పతాక సారాంశమును క్లుప్తముగా రాయండి

భాగం-3

5. కింది వానిలో ఒక ప్రశ్నకు 80 పదాలలో సమాధానము రాయండి.
1X4=4

అ. స్వాతంత్ర్య వాహిని నాటక సారాంశము రాయండి.
ఆ. స్వాతంత్ర్య వాహిని నాటకంలో పాత్రలను పరిచయం చేయండి.

6. కింది వానిలో ఒక ప్రశ్నకు 100 పదాలలో సమాధానము రాయండి.
1X5=5

అ. అభ్యుదయకవిగా శ్రీ శ్రీ ని పరిచయం చేయండి.
ఆ. దాశరధి రచనలలోని విశేషాలను తెలియ చేయండి.

భాగం -4

7. కింది వానిలో ఒక అంశం పైన సాధారణ వ్యాసమును 100 పదాలలో రాయండి. 1X5=5

అ. కోవిడ్ మహమ్మారి – తీసుకోవలసిన జాగ్రత్తలు
ఆ. జాతీయ సమైక్యత
ఇ. ప్రసార సాధనాలు లాభనష్టాలు

8. అనువదించండి. 1X4=4

**Floods are not new to India and this sub-continent, but in recent years the problem has received much greater attention perhaps largely because it has led to much greater damage than in the past. This is particularly true in the case of flash floods resulting from sudden and excessively heavy rain. In the case of India flooding is very much a function of the seasonal nature of our rainfall. The monsoons are spread over a short period during the year and often bring a concentrated volume of rain, which cannot be absorbed by the earth and finds outlet only in the form of streams that join up with our major river systems. But, flooding is not confined only to the main rivers of the country, often smaller tributaries and streams can cause heavy damage as well.**